# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023

WANAPARTHY

పేజీలు PAGES : 12


అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నది. ఉమ్మడి జిల్లాలోని 12 సెగ్మెంట్ల నుంచి 173 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఐదు జిల్లాల్లో 3,336 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 28,89,871 (పురుషులు 14,43,543, మహిళలు 14,46,229) మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరితోపాటు 37 మంది ఎన్ఆర్ఐలు, 62 మంది ట్రాన్స్‌జెండర్లకు ఓటు హక్కు ఉన్నది. ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. బుధవారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఎన్నికల సిబ్బందికి వీవీ ప్యాట్లు, ఈవీఎంలను అందజేశారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో పోలింగ్ బూత్‌ల వద్దకు వీరిని తరలించారు. సీసీ కెమెరాల నిఘాలో పోలింగ్ ప్రక్రియను కొనసాగించనుండగా.. 1,098 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



వనపర్తిలో పంపిణీ కేంద్రానికి హాజరైన ఎన్నికల సిబ్బంది





- ఉమ్మడి జిల్లాలో 3,336 పోలింగ్ కేంద్రాలు
- ఓటు వినియోగించుకోనున్న 28,89,871 మంది
- 1,098 సమస్యాత్మక ప్రాంతాలు
- సీసీ నిఘాలో పోలింగ్ సరళి పర్యవేక్షణ
- ఏర్పాట్లు పూర్తి

# ఓటేద్దాం.. రా

నేడు పోలింగ్.. సర్వం సన్నద్ధం

ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..


లోపలి పేజీల్లో..

- కర్షకులపై అక్కసు వెల్లగక్కిన రేవంత్
- కాంగ్రెస్ పాలనలో మస్తు తిప్పలు
- పట్వారీ వ్యవస్థతో ఆగమైనం..
- పహాణీల రాజ్యం వద్దంటున్న రైతులు
- పాత వ్యవస్థ తీసుకొస్తే భూములు గాయబ్ అంటూ ఆందోళన

6


## ధరణి పోతే కథ మొదటికే..

ధరణిపై హస్తం నేతలు అక్కసు వెల్లగక్కడంపై కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు. పోర్టల్‌తో ధనాధన్‌గా భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు జరుగుతుంటే ఆ పార్టీ నేతల కడుపు మండుతుండడంపై భగ్గుమన్నాయి. పటేల్, పట్వారీ వ్యవస్థ తెస్తామని ప్రచారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. పహాణీలతో పూర్తిగా ఆగమయ్యాం.. మళ్లా తీసుకొస్తే భూములు గాయబ్ కావడం, పంచాయితీలు షురూ కావడం ఖాయమని రైతులు వాపోతున్నారు. అప్పటి రాజ్యం వద్దు.. కాంగ్రెస్ నేతలకు ఎవుసం తెల్వదు.. ఏదేదో మాట్లాడుతారు.. తెలంగాణ ప్రభుత్వంలోనే మేము మంచిగున్నామని భూమిపుత్రులు సంతోషంగా చెబుతున్నారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)*



'చేతి'ని నమ్ముకుంటే చేటు తప్పదని కర్షకులు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాల పాటు 'హస్త'వ్యస్తంగా కొనసాగిన వారి పాలనలో తీవ్ర ఇబ్బందులు పడ్డాం.. మళ్లా ఇప్పుడేమో వ్యవసాయానికి 3 గంటల కరెంట్.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటూ అక్కసు వెల్లగక్కడంపై రైతన్నలు భగ్గుమంటున్నారు. వ్యవసాయ రంగంపై రేవంత్ తొండాట ఆడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వంలో 24 గంటల కరెంట్‌తో బంగారు పంటలు పండించి ఆర్థికంగా వృద్ధిలోకి వస్తుంటే చూసి ఓర్వలేక కడుపుమంటతో కుట్ర రాజకీయం చేయాలని చూస్తున్నారని కన్నెర్ర చేశారు. ఓటుతో వీరికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)*

## 'చేతి'తో చేటు

### 3 గంటల కరెంట్‌పై రైతుల్లో 'టెన్'షన్

- వ్యవసాయ కరెంట్‌పై రేవంత్‌రెడ్డి తొండాట

- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై కర్షకుల ఆగ్రహం
- ఆర్థికంగా వృద్ధిలోకి వస్తుంటే కడుపుమంట
- ఓటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక

7